CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 122 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | బుధవారం 7 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :122 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | WED 7 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి

- సీఎం అధ్యక్షతన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం
- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం
- టీమ్ వర్క్‌తోనే గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించామని వెల్లడి
- ఇకమీదట కూడా అదే జోరు కొనసాగించాలని సూచన



**పెన్ పవర్ డెస్క్:**2025లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. టీమ్ వర్క్‌తో పనిచేయడం వల్లే గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించామని, ఇదే జోరును రానున్న కాలంలోనూ కొనసాగించాలని మంత్రులకు, అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది కూడా పెట్టుబడుల ప్రవాహం మన రాష్ట్రం వైపే ఉండాలని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 14వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.19,391 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.సమావేశం ప్రారంభంలో మంత్రులు, అధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "2025లో అందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లే రాష్ట్రానికి తిరిగి బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న ప్రతిష్టను పునరుద్ధరించి, గూగుల్, టాటా, జిందాల్, అదానీ, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి," అని స్పష్టం చేశారు.

**పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "సూర్యలంక అత్యంత సురక్షితమైన బీచ్. దాని అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి. 15 కిలోమీటర్ల మేర కాలుష్య రహిత బీచ్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసి, రిసార్ట్స్‌కు బ్రాండింగ్ కల్పించాలి. మాల్దీవుల తరహాలో సూళ్లూరుపేట సమీపంలోని చిన్న చిన్న ద్వీపాలను 'ఐల్యాండ్ టూరిజం'గా

వివరాలు 2లో..



## ఏపీలో 14 కొత్త ప్రాజెక్టులు ఇవే... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎస్ఐపీబీ

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 14వ ఎస్ఐపీబీ సమావేశం
- రాష్ట్రంలో రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు ఆమోదం
- కొత్త పరిశ్రమల ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు
- ఇంధనం, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) 14వ సమావేశంలో భారీ పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో మొత్తం రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటి ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

**ఆమోదించిన పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలివే...**

ఆర్ణ కోస్టల్ రిసార్ట్స్-బాపట్ల జిల్లా-రూ. 187.58 కోట్లు-250 ఉద్యోగాలు

సైవెన్, యూనిఫై కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 183.87 కోట్లు-196 ఉద్యోగాలు

శుభం, ఇంద్రనీర్ కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 64.44 కోట్లు-100 ఉద్యోగాలు

ఇస్కాన్-సత్యసాయి జిల్లా- రూ. 425.20 కోట్లు-1035 ఉద్యోగాలు

సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్-అనంతపురం జిల్లా -రూ. 200.82 కోట్లు-245 ఉద్యోగాలు

నవ ఫుడ్ సెంటర్-తిరుపతి జిల్లా- రూ. 44.42 కోట్లు-500 ఉద్యోగాలు

వివరాలు 2లో..

## కాశీ ఎక్స్‌ప్రెస్ కు బాంబు బెదిరింపు



- గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి ప్రయాణిస్తున్న రైలుకు బాంబు బెదిరింపు
- 'మౌ' స్టేషన్‌లో రైలును నిలిపి తనిఖీలు నిర్వహించిన అధికారులు
- ఎలాంటి అనుమానిత వస్తువులు లభ్యం కాలేదని వెల్లడి

వివరాలు 2లో..

## వెనెజువెలా సంక్షోభం... భారత్‌కు మేలు చేస్తుందంటున్న నిపుణులు!

- వెనెజువెలా సంక్షోభంతో భారత్ ఆయిల్ బిల్లుపై తక్షణ ప్రభావం ఉండదన్న నిపుణులు
- ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సరఫరాలు మిగులు స్థాయిలో ఉన్నాయని వెల్లడి
- ఇతర దేశాలతో పోలిస్తే వెనెజువెలా నుంచి భారత్‌కు తక్కువ ధరకే చమురు
- అమెరికా జోక్యంతో భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా

వివరాలు 2లో..




## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య

- సుబ్బరాయసాగర్ ప్రాజెక్టుకు నీరు ఎప్పుడో రావాల్సిందన్న జేసీ
- వైసీపీ పాలకులు గేట్లు కనీసం గ్రీజు కూడా పూయలేదని మండిపాటు
- పెద్దారెడ్డి, ఆయన కొడుకులు ఎక్కడకు వెళ్లారని ప్రశ్న



**పెన్ పవర్ డెస్క్:**అనంతపురం జిల్లాలో సుబ్బరాయసాగర్ ప్రాజెక్ట్‌కి నీటి విడుదలలో ఆలస్యం జరిగిందని, అది గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే అని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. అనంతపురంలోని లక్ష్మీనగర్‌లో తన ఇంట్లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## మదురో లాగే ప్రధాని మోదీని ట్రంప్ కిడ్నాప్ చేస్తారా?



- పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలపై నెటిజన్లు ఆగ్రహం
- వెనెజువెలా సంక్షోభంపై మోదీ మౌనంగా ఉన్నారని ఆరోపణ
- మదురోను కిడ్నాప్ చేసినట్లుగా, మరే దేశాధినేతకైనా ఇలా జరగవచ్చని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**వెనెజువెలాలో నికోలస్ మదురోకు జరిగినట్లుగా భారతదేశంలో కూడా జరుగుతుందా? అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మన ప్రధానమంత్రిని కూడా కిడ్నాప్ చేస్తారా? అని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పృథ్వీరాజ్ చవాన్ ప్రశ్నించారు. ఆయన చేసిన

వివరాలు 2లో..

## కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఅవుట్... ఇంకా అదుపులోకి రాని మంటలు

- కోనసీమ జిల్లా ఇరుసుమండలో ఓఎన్‌జీసీ బావి బ్లోఅవుట్
- రెండో రోజూ అదుపులోకి రాని మంటలు
- భద్రతా చర్యల్లో భాగంగా 500 కుటుంబాల తరలింపు
- సీఎం, డిప్యూటీ సీఎం పరిస్థితిని సమీక్షిస్తున్నారని తెలిపిన ఎంపీ

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:**కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్‌జీసీ బావిలో చెలరేగిన మంటలు రెం డో రోజు కూడా అదుపులోకి రాలేదు. సోమవారం మధ్యాహ్నం మోరి-5 బావిలో

## భారీ భూకంపానికి చిగురుటాకులా వణికిన జపాన్?

- రిక్టర్ స్కేలుపై 6.2 పాయింట్ల తీవ్రత నమోదు
- ఊగిపోయిన భవనాలు, మెట్రో రైల్ స్టేషన్లు
- ప్రాణనష్టం జరగలేదని అధికారుల వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**జపాన్ లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.2 గా నమోదైంది. మంగళవారం ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో ఒక్కసారిగా భూమి కంపించింది. చుగోకు రీజియన్ లోని షిమానే ప్రిఫెక్చర్ లో భూకంప ప్రభావం ఎక్కువగా ఉందని అధికారులు తెలిపారు. భూ ప్రకంపనలు తీవ్రంగా

వివరాలు 2లో..

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత మాదే: వైసీపీకి పీవీఎన్ మాధవ్ కౌంటర్

- భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదేనన్న పీవీఎన్ మాధవ్
- వైసీపీ హయాంలో రాష్ట్రంలో అరాచకం సృష్టించారని విమర్శ
- కుప్పం వరకు హంద్రీనీవా నీళ్లు అందిస్తామని హామీ
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం చేస్తామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఘనత తమదేనంటూ వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్రంగా ఖండించారు. ఆ ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమి ప్రభుత్వానిదేనని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన మంగళవారం విశాఖపట్నంలో స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకాన్ని సృష్టించి, సంపదను నాశనం చేసిందని మాధవ్ ఆరోపించారు. ఇప్పుడు అన్నీ తామే చేశామని చెప్పుకోవడం

వివరాలు 2లో..

## కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత.. ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారా?

- 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై నెలకొన్న గందరగోళం
- ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో తేదీ మార్పుపై చర్చ
- గతంలోనూ వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భాలు
- తుది నిర్ణయం పార్లమెంటరీ వ్యవహారాల కమిటీదేనని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. 2017 నుంచి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తోంది. అయితే 2026లో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ మారుతుందా? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టవచ్చని కొన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**వారాంతంలో బడ్జెట్ కొత్తేమీ కాదు**

బడ్జెట్‌ను వారాంతంలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. 2025లో బడ్జెట్‌ను శనివారం నాడు ప్రవేశపెట్టారు.

వివరాలు 2లో..



## దామనపల్లి గ్రామంలో రైతుల కోసం పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 6:** అల్లూరి జిల్లా జికే వీధి మండలంలో దామనపల్లి గ్రామంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రస్తుతం రబి సీజన్‌లో ఈ గ్రామంలో వరి పంట నారు మడ దశలో ఉందని రైతులకు తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు నారు పంట యాజమాన్య పద్ధతులు వివరించబడింది.అలాగే, ప్రస్తుతం రైతులు వేరుశెనగ పంట సాగింపులో ఆసక్తి చూపుతుండగా, మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు మాట్లాడుతూ రైతులకు 90% రాయతీపై వేరుశెనగ విత్తనాలు అందించనుందని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుందేరి రామకృష్ణ, నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉషా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులు పంట యాజమాన్యం, విత్తన వినియోగం మరియు పంట దిగుబడిని మెరుగుపరచే మార్గాలపై అవగాహన పొందారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## ప్రోటోకాల్ గాలికొదిలి మాజీ ఎమ్మెల్యేతో శంకుస్థాపన..?



స్థానిక సర్పంచ్, ఎంపీపీకి సమాచారం లేకుండానే కార్యక్రమం
ప్రోటోకాల్ పక్కనపెట్టి రాజకీయ హడావుడి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 6:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ చామగడ్డ గ్రామంలో ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరించి కూటమి నాయకులు వ్యవహరించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రెండు బ్రిడ్జిలకు పాడేరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి శంకుస్థాపనలు చేయడం వివాదాస్పదంగా మారింది.ప్రజల చేత ఎన్నికైన స్థానిక సర్పంచ్, మండల ఎంపీపీ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కనీసం లేకుండానే కార్యక్రమం నిర్వహించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రోటోకాల్ ప్రకారం ఎటువంటి పదవిలో లేని మాజీ ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేయడం ఏంటని గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి ప్రశ్నించారు.గతంలో గౌరవనీయమైన ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి స్వయంగా ప్రోటోకాల్‌ను విస్మరించడం విడ్డూరమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి, జైకొట్టే కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, కూటమి నాయకులు ప్రోటోకాల్ పాటించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమాల్లో గూడెం కొత్తవీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపీటీసీలు కిల్లో ఈశ్వరమ్మ, కొర్ర రాజులమ్మ, వైసీపీ నాయకులు అరికట్ల ఆంజనేయులు (అంజి), ఉపసర్పంచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 8 నుంచి విశాఖ శిల్పారామంలో
## ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా 2026

**15 రోజుల పాటు దేశవ్యాప్తంగా హస్తకళల ప్రదర్శన**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా 2026" ఈ నెల జనవరి 8 నుంచి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు విశాఖపట్నం మధువి రవాడలోని శిల్పారామం ప్రాంగణంలో ఘనంగా జరగనుంది. ఈ విషయాన్ని శిల్పారామం సీఈవో స్వామినాయుడు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.దేశవ్యాప్తంగా ఉన్న సంప్రదాయ కళలు, హస్తకళలకు ప్రోత్సాహం అందించడమే ఈ మేళా ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అనుభవజ్ఞులైన శిల్పులు, కళాకారులు తమ ప్రత్యేకమైన హస్తకళ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించనున్నారని పేర్కొన్నారు.

మేళాలో ప్రత్యక్ష శిల్పకళ ప్రదర్శనలు, రంగుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రాష్ట్రాల సంప్రదాయ వంటకాల స్టాళ్లు సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కళాకారులకు ప్రత్యక్ష మార్కెట్ అవకాశాలు లభించడంతో పాటు, ప్రజలు భారతదేశపు సంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యాన్ని దగ్గరగా అనుభవించే అవకాశం కలుగుతుందన్నారు.ఈ ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా 2026ను జనవరి 8వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసా ద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షం లో అధికారికంగా ప్రారంభించనున్నట్లు సీఈవో స్వామినాయుడు తెలిపారు.



కళలు, హస్తకళలను ప్రేమించే ప్రజలు పెద్ద సం ఖ్యలో హాజరై మేళాను విజయవంతం చేసి, కళాకారులను ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అడవులను కాపాడితేనే మానవ మనుగడ

**తీములభంధ గ్రామంలో అవగాహన కార్యక్రమం**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 6:** మండలంలోని తీములభంధ గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అడవులను కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. అడవుల నాశనం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, ప్రతి ఒక్కరూ అడవుల రక్షణకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గూడెం సెక్షన్ ఎఫ్ఎస్ఓ డి. పుష్పావతి, ఎఫ్‌బీఓ ఆర్. భద్రం, గూడెం బీట్ ఎఫ్‌బీఓ జి. శ్రీనివాస్, మండపల్లి బీట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 6 :** పశ్చిమ నియోజకవర్గం, జీవీఎంసీ 92వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకురాలు సూర్యకళ కుమారుడు అనారోగ్యానికి గురై విశాఖపట్నం, కింగ్ జార్జ్ ఆసుపత్రి (కే.జీ.హెచ్) లోని ఈ ఎండి వార్డులో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా సూర్యకళని, ఆమె కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే గణబాబు, చికిత్స పొందుతున్న యువకుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందుబాటులో ఉంటాయని తెలియజేస్తూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

**వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధిపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారంపై బహిరంగ చర్చకు సిద్ధమని వీఎమ్ ఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు వాస్తవ విరుద్ధమని, అవి హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్రను "ఉత్తమ ఆంధ్ర"గా తీర్చిదిద్దే దిశగా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తోందని ప్రణవ్ గోపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రతిష్టా త్మక సంస్థలకు భూముల కేటాయింపులు జర గడంతో పాటు కార్యాలయ నిర్మాణాలకు శంకు స్థాపనలు కూడా పూర్తయ్యాయని చెప్పారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విషయానికి వస్తే, ఇది 2015లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నే కేంద్ర ప్రభుత్వ అనుమతులు, గ్రీన్‌ఫీల్డ్ స్టేటస్, మాస్టర్ ప్లాన్‌తో ప్రారంభమైన ప్రాజెక్ట్ అని ఆయన గుర్తు చేశారు. 2019 ఎన్నికల నాటికే కేంద్రంతో అన్ని ప్రాథమిక ప్రక్రియలు పూర్తయ్యా యని, అప్పటికే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కూడా జరిగిందన్నారు. అనుమతు లు లేకుండానే శంకుస్థాపన చేశారన్న ప్రచారం పూర్తిగా అసత్యమని, అవసరమైన అనుమ తులు లేకుండా ఏ రాష్ట్రంలోనైనా అంతర్జాతీ య విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడం సాధ్యమా అని ప్రశ్నించారు. భూసేకరణ జర గలేదన్న వైసీపీ వాదన కూడా వాస్తవానికి దూరమని, భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. అయితే 2019 తర్వాత వైసీపీ ప్రభుత్వం నిర్వాసితులను రెచ్చగొట్టి, పరిహారం పెంపు పేరుతో కేసులు పెంచడం వల్లే ప్రాజెక్ట్ ఆలస్యం అయ్యిందని స్పష్టం చేశారు.2019లో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన అదే ప్రాజెక్టుకు 2023లో జగన్ మరోసారి శంకుస్థా పన చేయడాన్ని ప్రజలే ఎలా అర్థం చేసుకోవాలో తేల్చుకుంటారని అన్నారు. అమరావతిని నాశ నం చేసిన ప్రభుత్వం ఇప్పుడు అభివృద్ధి గురిం చి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శిం చారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్ వల్ల ఉత్తరాంధ్రకు గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని, దీనికి బీజం వేసింది చంద్రబాబు నాయుడేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ ఆలస్యానికి పూర్తి బాధ్యత వైసీపీదేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ గుర్తుంచుకోవాలని సూచించారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఏ ఒక్క పార్టీకి చెందిన ఆస్తి కాదని, ఇది చంద్రబాబు విజన్‌తో ప్రారంభమైన రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్ట్ అని ప్రణవ్ గోపాల్ అన్నారు. టీడీపీ తీసుకొచ్చిన భోగాపురం ఎయిర్‌పోర్ట్, గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు క్రెడిట్ తీసుకునే ప్రయత్నాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు.2015 ఫిబ్రవరి 12న విజయనగరం పర్యటనలో సీఎం చంద్రబాబు భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రకటిం చారని, అదే ఏడాది ఏప్రిల్ 9 నుంచి భూసేకరణ ప్రారంభమై, ఎయిర్‌పోర్ట్ అథారిటీ అనుమతి, ఆర్‌పీఓ, ఫీజిబిలిటీ రిపోర్టు కూడా వచ్చిన విషయాలు తెలుసుకుని మాట్లాడాలని వైసీపీ నేతలకు హితవు పలికారు.గతంలో విశాఖ విమానాశ్రయంలో ఈగలు తోలుతుంటే మరో ఎయిర్‌పోర్ట్ ఎందుకని ప్రశ్నించిన జగన్, అధికా రంలోకి వస్తే భూములు వెనక్కి ఇస్తామని రైతు లను తప్పుదోవ పట్టించారని గుర్తు చేశారు. అలాంటి విమానాశ్రయం ఇప్పుడు సిద్ధమవుతు న్న దశలో "ఇది మా ఘనత" అని చెప్పుకోవడం రాజకీయ వంచనకు నిదర్శనమని ప్రణవ్ గోపాల్ తీవ్రంగా విమర్శించారు.

## పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్స్, సర్వే
## సమస్యలను సంక్రాంతి లోపు పూర్తి చేయాలి.



- ప్రతి మండలంలో వారంలో ఒక రోజు ఆర్డీవో నేతృత్వంలో రెవెన్యూ కమిటీ పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించుటకు ప్రత్యక్ష పర్యవేక్షణ
- జిల్లాలో పెండింగ్ ఉన్న రెవిన్యూ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,జనవరి 6:** జిల్లాలో పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్, సర్వే సమస్యలను సంక్రాంతి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ పీవో ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా రెవెన్యూ సంబంధిత సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతిరోజు పెండింగ్ ఉన్నటువంటి భూ సంబంధిత సర్వేలపై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్, రీసర్వే సంబంధిత సమస్యలు అధికారులను మండల తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి వారం ఒక ఒకరోజు ఆర్ డి వో నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ రెవిన్యూ సంబంధిత సమస్యలపై ఒక్కొక్క మండలంలో పర్యటించి రెవెన్యూ దస్త్రాలపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పరిష్కారం కాని సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలన్నారు. జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిన జటిలమైన సమస్యలను సిసిఎల్ఏ దృష్టికి తీసుకు వెళ్లడం పరిష్కరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయి సచివాలయ సిబ్బంది, వీఆర్వో సర్వేయర్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

జిల్లాలో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ శత శాతం పూర్తి చేయాలనీ, పంపిణీలో వచ్చే అవాంతరాలను అధిగమించాలన్నారు. మండలాల్లో పెండింగ్ ఉన్న చౌక దుకాణాల రెన్యువల్ కొరకు చౌక ధరల దుకాణాలకు సంబంధిత దస్త్రాలను ఆర్డీవో కార్యాలయానికి పంపించి అనుమతులు తీసుకోవాలన్నారు. రేషన్ పంపిణీ, స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, తొలగింపు సమగ్ర సమాచారంతో చేపట్టాలన్నారు. పెండింగ్ లో ఉన్న సభ్యుల ఈ కెవైసీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. గృహ నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించి, పూర్తి అయిన నిర్మాణాలకు బిల్లులు సకాలంలో మంజూరు చేయాలన్నారు. జివో ఎమ్ఎస్ 23 ప్రకారం లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలను గుర్తించాలన్నారు.

ఔత్సాహికపారిశ్రామికవేత్తలు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనుటలో ప్రభుత్వ రాయితీలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదు దారుని తో సమస్య యొక్క అంశాలపై వివరించి సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. పెండింగ్ లో ఉన్న కుల ధ్రువీకరణ పత్రాలను కూలం కుషంగా పరిశీలన చేసి మంజూరు చేయాలన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా పరిష్కారం కానీ భూ సమస్యలకు సంబంధించిన పరిష్కారం కాని సివిల్ సమస్యలను ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు.

అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో గల జిల్లా పిజిఆర్ఎస్ ఫిర్యాదుల విభాగంలో తనిఖీ చేసి పెండింగ్ అప్లికేషన్ల వివరాలు,సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్,
ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, చింతూరు ఇంచార్జ్ పివో శుభం నొక్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో లోకేశ్వరరావు, వివిధ మండలాల రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్ షో కేసులో నిందితునికి శిక్ష..



**పాడేరు , పెన్ పవర్,జనవరి 6 :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోర్సు చట్టం కింద నమోదైన 88/2024 బ/o 376(3),366(ఖ), 452అజూఎ&ంవఎ5(ఎ)తీ/ఎ6 కేసులో నిందితునికి శిక్ష ఖరారు అయింది.

నవంబర్ 2025లో విచారణ పూర్తి చేయగా 2026 జనవరిలో ఫోక్సో చట్టం కింద నేరం విచారణ కోసం ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు వెలువడిచ్చారు.

ఈ సంఘటనపై పలు సెక్షన్ల తో కేసు నమోదు చేసి మైనర్ బాలిక అపహరణ లైంగిక వేధింపులకు సంబంధించి ఘటనపై ఒక్క రోజులోనే నిందితుని పట్టుకొని పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ సంఘటనపై తీర్పు వెలువడడంతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మీడియా సమావేశం నిర్వహించి సంఘటన వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసులు నిఘవర్గాలు చాకచక్యంగా వ్యవహరించి ఒక రోజులోనే నిందితుని పట్టుకోవడం జరిగిందని పట్టణంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ చేసి సాంకేతిక డేటా పరిశీలన చేసి ఫోరెన్సిక్ ఆధారాలు సేకరించి సాక్షుల వాగ్మూలంతో అత్యంత శాస్త్రీయంగా ఆధారాలను సమర్పించడం జరిగిందని అన్నారు.

ఈ కేసు దర్యాప్తు వేగవంతంగా చేశామని 54 రోజులలోనే చార్జ్ సీటు దాఖలు చేయడం జరిగిందని అన్నారు.

ఈ కేసు పై విచారణ జరిపిన విశాఖపట్నం ఫోక్ షో చట్టం ప్రత్యేక కోర్టు తీర్పును విలువరించింది.

నిందితునికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష యాభై వేలు జరిమానా విధిస్తూ బాధితులకు రెండు లక్షలు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించిందన్నారు.

మహిళల రక్షణ పిల్లలపై జరిగే నేరాల పట్ల పోలీస్ ప్రాసిక్యూషన్ విభాగాలకు ఉన్న నిబద్ధతను ఆయన వివరించారు.

కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీస్ అధికారులను అభినందించారు.

నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పి అభిషేక్, సిఐ దీనబంధు తదితరులు పాల్గొన్నారు.

## అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి కో-డిజైన్ వర్క్ షాప్ కార్యక్రమం....



**నాతవరం,పెన్ పవర్ (జనవరి 06)**

సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్, డి.బి.టి వెల్ కం ట్రస్ట్ ఇండియా అలియన్స్ వారు భారత దేశంలో ప్రజలు అధిక రక్తపోటుతో (బిపి) బాధపడుతున్న వారి వ్యాధిని అదుపులో ఉంచుకోవడానికి కో- డిజైన్ వర్క్ షాప్ ను మంగళవారం నాతవరంలో గల సచివాలయం వద్ద నిర్వహించారు.గ్రామంలో గల బిపి వ్యాధిగ్రస్తులను,వారికి సహాయ సహకారాలు అందిస్తున్న వారితోను,ఆరోగ్య కార్యకర్తలతో కో- డిజైన్ వర్క్ షాప్ ను నిర్వహించారు.డి.బి.టి వెల్ కం ట్రస్ట్ కి చెందిన డాక్టర్ నిఖిల్ మాట్లాడుతూ బిపిని ఎలా నియంత్రించుకోవాలి,ఎటువంటి సవాళ్లు ఎదుర్కొంటున్నారు అని బిపి వ్యాధి గ్రస్తులు అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.అయితే వాటిని ఎలా పరిష్కరించుకోవాలి,ఎలాంటి ప్రణాళికలు కలిగి ఉండాలి అనే దానిపై ఈ వర్క్ షాప్ లో వివరించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

## వైద్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మోసం,గిరిజన మహిళాకు రెండు లక్షల ముప్పై వేలు వెంటనే తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసిన:

- టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



**పాడేరు , పెన్ పవర్, జనవరి 6:**అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పెట్ పేట మాలిపుట్టు గ్రామానికి చెందిన వంతల ఊర్మిళ ఙ/శీ రమ్మ జి ఎన్ ఎం జనరల్ నర్సింగ్ ఉతీర్ణత పొంది ఆమె ఉపాధి అవకాశాల కోసం వైద్య శాఖ ఆఫీస్ లో సమాచారం అడిగి తెలుసుకుంటున్న తరుణంలో విశాఖపట్నం కు చెందిన మురళి గణేష్ అనే వ్యక్తి డి. ఎం & హెచ్ ఓ ఆఫీస్ నందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేస్తున్నాని జనరల్ నర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని ఉద్యోగం కావాలంటే 230000 రెండు లక్షల ముప్పై వేల రూపాయలు 2023 డిసెంబర్ నెలలో ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటికి వంతల ఊర్మిళకి ఉద్యోగం ఇప్పంచలేదని గోమంగి పి హెచ్ సి లో నర్సింగ్ పోస్ట్ ఖాళీగా ఉందని పేక్ కాల్ లెటర్ ఇవ్వడం జరిగింది మురళి గణేష్ కు ఎన్ని సార్లు ఫోన్ చేస్తున్న కనీసం స్పందించటం లేదు సదరు మహిళాకు మోసం చేసిన మురళి గణేష్ కు తక్షణమే తీసుకున్న డబ్బులు రికవరీ చేసి సదరు మహిళకు న్యాయం చేయాలని అలాగే గిరిజన మహిళకు మోసం చేసిన మురళి గణేష్ కు శిక్ష పడేలా చూడాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి డిమాండ్ చేసారు.

## మధ్యాహ్న భోజన పథకం అమలుపై క్షేత్రస్థాయి తనిఖీలు

- మధురవాడలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన
- ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ్ ప్రతాపరెడ్డి



**బిమిలి, పెన్ పవర్, జనవరి 06 :**మధురవాడ ప్రాంతంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న మధ్యా హ్న భోజన పథకాన్ని ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ్ ప్రతాపరెడ్డి మంగళవారం క్షేత్రస్థా యిలో పరిశీలించారు. ఈ పర్యటనలో బోర్డు సభ్యులు, విద్యాశాఖ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.కొమ్మాది, సాయిరాం కాలనీ, రిక్షా కాలనీ ప్రాంతాల్లోని ఎంపీయూపీ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలను అధికారులు సందర్శించారు. విద్యార్థులకు వడ్డి స్తున్న భోజనం నాణ్యత, వంటగదుల పరిశు భ్రత, మెనూ అమలు తదితర అంశాలను ఛైర్మన్ స్వయంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ విషయంలో ఎలాంటి అలసత్వం వహించరా దని ప్రతాపరెడ్డి స్పష్టం చేశారు. పథకం అమ లులో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిం చాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ప్రేమ్ కుమార్, ఐసీడీఎస్, సివిల్ సప్లై అధికారులు, మధ్యాహ్న భోజన పథకం పర్య వేక్షకులు, ఫుడ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా జనసేన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



- దక్షిణం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**విశాఖ జనసేన పార్టీ నగర కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు దక్షిణ నియోజకవర్గ పబ్లిక్ గ్రీవెన్సీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ హాజరై వివిధ వార్డుల నుంచి వచ్చిన ప్రజా అర్జీలను స్వయం గా స్వీకరించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. అనంతరం వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడు తున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దర ఖాస్తు చేసుకున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన చెక్కులను, ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతు ల మీదుగా పంపిణీ చేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదా రుల వివరాలు,30వ వార్డు చెందిన కె. పోలమ్మ రూ. 4,00,000/-30వ వార్డు చెందిన దండు త్రిమూర్తి రూ. 56,200/-35వ వార్డు చెందిన జి. అమ్మతల్లి రూ. 48,166/-35వ వార్డు చెందిన యు. రూపశ్రీ రూ. 34,688/- మొత్తం రూ. 5,39,054/- విలువైన ముఖ్యమం త్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో పాటు సంబంధిత వార్డుల కూటమి కార్పొరే టర్లు, వార్డు అధ్యక్షులు, జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి వైసీపీ అండ



**నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేత**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయితీ ఆర్.వి. నగర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో నిక్కుల సావిత్రికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను కలచివేసింది. విషయం తెలుసుకున్న పాడేరు శాసనసభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు వెంటనే స్పందించి మండల నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, చిరు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు, ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి పంచాయితీ స్థాయిలోనూ, ప్రభుత్వ పరంగా కూడా సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, జీకే వీధి2 ఎంపీటీసీ కొర్ర రాజులమ్మ, రింతాడా ఎంపీటీసీ కిల్లో ఈశ్వరమ్మ, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్‌కుమార్, మండల యువజన అధ్యక్షులు కొర్ర బాబి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, సోషల్ మీడియా అధ్యక్షులు పాతూను లక్ష్మణ్, ఉపసర్పంచ్ కొర్ర రాంబాబు, ఆర్.వి. నగర్ వార్డు సభ్యులు అరికట ఆంజి, సూపర్ సర్పంచ్ కొర్ర కృపా, సీనియర్ నాయకులు రాజారావు, కొర్ర శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నూతన పాసు పుస్తకాలు పంపిణీ.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 06 పెన్ పవర్.** ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు నాంది పలుకుతు రెవిన్యూ వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు చేస్తున్న కూటమి ప్రభుత్వం.పార్వతీపురం మన్యం జిల్లా,గరుగుబిల్లి మండలం శివ్వాం గ్రామంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నాడు మండల తహసీల్దారు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పట్టాదారు పాసుపుస్తకాలలో అసలు లబ్ధిదారుల ఫోటోలు లేకుండా,ఇతరుల ఫోటోలు ఉండటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రస్తుతం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా,నిర్లక్ష్యం లేకుండా అమలు చేస్తున్నామని.ఇప్పటికే అనేక గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు ఆయా గ్రామాల్లో రీ-సర్వే చేయించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు.అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కిన మధుసూదన్ రావు,నాటక రంగ స్టేట్ డైరెక్టర్ అంబటి రాంబాబు,గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు,మండల కన్వీనర్ మరడాన నారాయణ స్వామి,నాయకులు మరడాన తవిటినాయుడు,విజయంకుశం,సింహాచలం, పూర్ణచంద్రరావు,రెవెన్యూ శాఖ అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ 2047 దిశగా కేంద్ర ప్రభుత్వం ముందడుగు

- 'వీబీజీ,జి రామ్ జిగా'తో గ్రామీణ ఉపాధికి నూతన రూపం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**వికసిత్ భారత్2047 లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట మైన చర్యలు తీసుకుంటోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. విశాఖ పట్నంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధి అని ప్రధాని మోదీ స్పష్టంగా విశ్వసిస్తున్నారని మాధవ్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నివారించేందుకు గతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకువచ్చార ని, అయితే ఆ పథకంలో అనేక లోపాలు, నిధు ల దుర్వినియోగం చోటుచేసుకున్నాయని విమ ర్శించారు.ఈ లోపాలను పూర్తిగా సవరించి, పారదర్శకతతో కూడిన నూతన ఉపాధి పథ కాన్ని కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత ఉపాధి కల్పించడమే లక్ష్యంగా 'వీబీజీ జి రామ్ జిగా' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వెల్లడించా రు.ఈ నూతన పథకం ద్వారా లబ్ధిదారులకు 125 పనిదినాలు కల్పించడంతో పాటు, దీర్ఘ కాలిక ఆస్తుల సృష్టి జరుగుతుందని చెప్పారు. పథకం అమలులో కేంద్రరాష్ట్రాల భాగస్వా మ్యాన్ని స్పష్టంగా నిర్ణయించామని, ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వ్యయాన్ని భరిస్తుందని వివరించారు. గత పథకాలలో ఉన్న రాజకీయ ప్రభావం, అక్ర మాలు, లోపాలను పూర్తిగా తొలగించి ఈ కొత్త పథకాన్ని రూపొందించామని తెలిపారు. ఈ పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించి, కూటమి నాయకులతో కలిసి ప్రజల్లోకి తీసుకెళ్తామని మాధవ్ స్పష్టం చేశారు.ఈ పథకంపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించిన మాధవ్, మహాత్మా గాంధీ ఆలోచనలను ఆచర ణలోకి తీసుకెళ్లే పార్టీ బీజేపీనేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గాంధీజీని పేరుకే పరిమితం చేసిం దని విమర్శించారు.భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయి ర్‌పోర్టు భూ సేకరణ ప్రారంభం ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసునని, ఆ ఎయిర్‌పోర్టు పూర్తి క్రెడిట్ ఎన్డీఏ ప్రభుత్వానికే చెందుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో విశాఖ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్, రాష్ట్ర కార్యదర్శి కే. సురేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దామనపల్లి పంచాయతీ లో పరిశుభ్రత కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 5:**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసుకుని, సర్పంచ్ కె. రామకృష్ణ నేతృత్వంలో దామనపల్లి పంచాయతీ లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్డబ్ల్యూఎస్ జెఈ కళ్యాణ్ రాము పరిశీలించారు.సర్పంచ్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, ప్రతి గ్రామవాసి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను చేపట్టాలని, చెత్తను కేవలం ఇంట్లో ఇచ్చిన బుట్టల్లో లేదా గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్లేస్‌లలో మాత్రమే వేయాలన్నారు. పరిశుభ్రత మన ఆరోగ్యానికి కీలకం, ఆరోగ్య ప్రజలు ఉన్న సమాజమే అభివృద్ధి చెందగలదని అన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ సావిత్రి మరియు స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు.

ద

# భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ దోపిడీకి కూటమి యత్నం

- ఎయిర్‌పోర్టు నుంచి రోడ్ కనెక్టివిటీ ఏది?
- కేంద్ర మంత్రి సమాధానం చెప్పాలి
- వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు తీవ్ర విమర్శలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మా ణానికి సంబంధించిన పూర్తి క్రెడిట్ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, అయి తే ఆ క్రెడిట్‌ను నిస్సిగ్గుగా సీఎం చంద్రబాబు నా యుడు, కూటమి నేతలు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్య క్షుడు కెకె రాజు మండిపడ్డారు. విశాఖలోని వైయ స్సార్‌సీపీ నగర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కెకె రాజు మాట్లాడారు. భూసేకరణ నుంచి అనుమతులు, ఒప్పందాలు, నిర్మాణ పనుల వరకు ఎయిర్‌పో ర్టుకు సంబంధించిన అత్యధిక శాతం పనులు జగన్ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన స్పష్టం చేశారు.

జగన్ చొరవతోనే భోగాపురం ఎయిర్‌పోర్టు ముందుకు

2019లో సీఎం బాధ్యతలు చేపట్టిన వెంటనే జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధిపై స్పష్ట మైన దృష్టితో ముందుకెళ్లారని కెకె రాజు గుర్తు చేశారు. 2020లో ఎయిర్‌పోర్టు నిర్మాణ ఒప్పం దాలు, 2021లో భూసేకరణ ప్రారంభం, 2022 లో అవసరమైన అనుమతులు, 2023 జనవరి లో భూసేకరణ పూర్తి చేసి, అదే ఏడాది మే 3న పనులు ప్రారంభించారని తెలిపారు. 2026 జూన్ నాటికి ఎయిర్‌పోర్టు పూర్తవుతుందని అప్పుడే స్పష్టమైన టైమ్ ఫ్రేమ్ ప్రకటించారని చెప్పారు.

70 మీటర్ల వెడల్పు రోడ్డుకు మాస్ట ర్ ప్లాన్ సిద్ధం విశాఖ నగరం నుంచి భోగా పురం ఎయిర్‌పోర్టు వరకు 70 మీటర్ల వెడల్పు తో ప్రధాన రహదారి నిర్మాణానికి జగన్‌గారి హయాంలోనే సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందిం చారని కెకె రాజు వెల్లడించారు. అయితే అధికా రంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఆ కీలక రహదారి అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిం దని ఆరోపించారు.

ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు ఎలా వెళ్లాలి?

ప్రస్తుతం విశాఖ నుంచి భోగాపురం మధ్య ఒకే ఒక్క రహదారి ఉండటంతో ఆనందపురం జంక్షన్ వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవు తున్నాయని అన్నారు. 70 మీటర్ల వెడల్పు ప్రధాన రహదారికి సంబంధించిన డీపీఆర్, రోడ్ అలైన్‌మెంట్, అనుమతులు ఇప్పటివరకు సిద్ధం కాలేదని, అయినా కూటమి నేతలు అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని కెకె రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి సమాధానం చెప్పాలి భోగాపురం ఎయి ర్‌పోర్టుకు పక్కా రోడ్ కనెక్టివిటీ లేకుండా ప్రయా ణికులు ఎలా వెళ్లాలని ప్రశ్నించిన కె.కె రాజు, దీనిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో వైయస్సార్‌సీపీ విశాఖ తూ ర్పు నియోజకవర్గం నాయకులు మొల్లి అప్పా రావు, ఎస్‌ఈసీ సభ్యుడు బాణాల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో రైతు పాస్ పుస్తకాలు పంపిణీ



**పద్మనాభం.పెన్ పవర్, జనవరి 06 :**పద్మనాభం. మండలంలోని విలాస్ ఖాన్ పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తిమ్మాపురం గ్రామంలో మంగళవారం మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా స్థానిక తాసిల్దార్ కే ఆనందరావు ఆధ్వర్యంలో ఈ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో 249 మంది రైతులకు చెంది న వారి యొక్క భూమి వివరాలత ఆ రాష్ట్ర ప్రభుత్వం రాజముద్ర వేసి రైతు పాసుబుక్కుల ను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నేత గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి6:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్.వి. నగర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి 12:30 గంటలకు నిక్కుల సావిత్రి కి చెందిన ఇల్లు ప్రమాదవసత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ, “అగ్ని ప్రమాదంలో గృహాన్ని కోల్పోవడం అత్యంత బాధాకరంగా ఉంది. ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో ఉంచి, తక్షణమే అవసరమైన సహాయం అందిస్తుంది” అందుకు అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కోరాబు నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. బాధితులకు సహాయం అందించేందుకు గాను అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

## ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి



**గాజువాక పెన్ పవర్, జనవరి 06**

పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులకు వెళ్లేటప్పుడు ఇద్దరూ కూడా హెల్మెట్ ధరించాలని. రోడ్డు ప్రమాదాలు జరిగినట్లయితే హెల్మెట్ మీ శిరస్సుకు రక్షణ కవచంలా పని చేస్తుందని ట్రాఫిక్ సీఐ హుస్సేన్ అన్నారు. షీలానగర్, ఓల్డ్ గాజువాక జంక్షన్ లో తనిఖీలు నిర్వహించారు . ఎస్సై సాంతరం, ఎస్సైరాధాకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# కేజీహెచ్‌లో సహాయక సాధారణ ప్రసవాలపై ప్రత్యేక శిక్షణ



- శస్త్రచికిత్స లేకుండా సురక్షిత ప్రసవాలే లక్ష్యం
- ఆంధ్ర మెడికల్ కాలేజీలో విజయవంతంగా శిక్షణా శిబిరం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**ప్రసవ వేదనలో ఉన్న గర్భిణీ మహిళలకు శస్త్రచికిత్స అవసరం లేకుండా సురక్షితమైన సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యుల నైపుణ్యా న్ని పెంపొందించేందుకు, కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్), ఆంధ్ర మెడికల్ కాలేజీలో సహాయక సాధారణ ప్రసవాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమా న్ని విజయవంతంగా నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం (ఆరోగ్యంకుటుం బ సంక్షేమ శాఖ కమిషనర్) ఆధ్వర్యంలో, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ మరియు ఐక్యరాజ్యస మితి బాలల నిధి సంస్థ సహకారంతో ఈ శిక్షణ ను ఆంధ్ర మెడికల్ కాలేజీ వీడియో సమావేశ మందిరంలో నిర్వహించారు. డిసెంబర్ 2024 నుంచి మూడు సంవత్సరాల పాటు అమలు చేస్తున్న సహాయక సాధారణ ప్రసవాల కార్యాచ రణ ప్రణాళికలో భాగంగా ఈ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అదనపు వైద్యమాతృ శిశు సంరక్షణ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సి పాల్ డాక్టర్ సంధ్య, కేజీహెచ్ వైద్యాధికారి డాక్ట ర్ ఐ. వాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రమేష్, ప్రసూతి మరియు గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సౌమి ని సంయుక్తంగా ప్రారంభించారు. ఫెర్నాండెజ్ ఫౌండేషన్‌కు చెందిన ఇద్దరు సీనియర్ నిపుణు లు ఈ శిక్షణను పర్యవేక్షించారు. ప్రసవ సహా యక పరికరాలైన ఫోర్సెప్స్ బలవంతపు ప్రసవ పరికరం మరియు వాక్యూమ్ శోషణ పరికరం లను ఉపయోగించి సురక్షితంగా ప్రసవం చేయు విధానాలపై వైద్యులకు ప్రత్యక్ష ప్రాయోగిక శిక్షణ అందించారు. సాధారణ ప్రసవం మరియు సిజేరి యన్ శస్త్రచికిత్స మధ్య కీలకమైన సహాయక ప్రసవ ప్రక్రియపై అవగాహన కల్పించడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.

ఈ శిక్షణా శిబిరంలో మొత్తం 57 మంది వైద్యు లు పాల్గొన్నారు. ఇందులో కేజీహెచ్ మరియు విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి 6 మంది సహాయ ప్రొఫెసర్లు, జిల్లా ఆసుపత్రుల నుంచి ఎంపికైన 41 మంది ప్రసూతి వైద్యులు, కేజీహెచ్‌కు చెందిన 20 మంది పీజీ వైద్య విద్యా ర్థులు ఉన్నారు. సహాయక సాధారణ ప్రసవాల ప్రక్రియలో వైద్యుల నైపుణ్యాన్ని పెంపొందిం చడం ద్వారా తల్లీబిడ్డల అనారోగ్య సమస్యలు మరియు మరణాల రేటును గణనీయంగా తగ్గిం చవచ్చని అధికారులు తెలిపారు. శిక్షణ ము గింపు సందర్భంగా తదుపరి కార్యాచరణపై అధికారులు స్పష్టతనిచ్చారు. వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన ప్రసవ సహాయక పరికరాల లభ్యతను తక్షణమే అంచనా వేసి లోపాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే శిక్షణ పొందిన వైద్యులు తమ తమ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించే సహాయక ప్రస వాల తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, అవస రమైన సాంకేతిక సహాయాన్ని అందిస్తామని వెల్లడించారు.

## మృతి చెందిన శేఖర్ కుటుంబాని కి వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా



**పిల్లల చదువుకు ఆర్థిక సాయం కుటుంబానికి అండగా ఉంటానని హామీ**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి తన మానవతా హృ దయాన్ని చాటుకున్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఆయనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభి స్తోంది. ఈ క్రమంలో 38వ వార్డు సీతారాం స్వా మి టెంపుల్ స్ట్రీట్‌లో నివసించే తామరపల్లి శేఖర్ ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని పరామర్శించిన వాసుపల్లి గణేష్ కుమార్ వారి దుఃఖానికి చలించిపోయారు. శేఖర్ పిల్లల చదువు నిమిత్తం తక్షణ సహాయం గా తన సొంత నిధుల నుంచి రూ 5,000ను శేఖర్ భార్య అనంతలక్ష్మికి అందజేశారు. భవి ష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉం టానని భరోసా ఇచ్చారు. పదవులు లేకున్నా మంచి మనసుతో సేవ చేయవచ్చని వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి నిరూపించారు. ఎమ్మె ల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభి వృద్ధికి నిరంతరం కృషి చేసిన ఆయన, ప్రస్తుతం కూడా ప్రజాసేవను కొనసాగిస్తూ నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వ్యక్తమవుతోంది.

ఈ కార్యక్రమంలో 38వ వార్డు అధ్యక్షుడు గురజాపు రవి, కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవిడ్ రాజు, చేపల బుడ్డి, కోసూరి కిరణ్, పట్నాల సతీష్, రమాదేవి, అన్మోల్, శ్యామ్, సందీప్, అనీష్, సాగర్, అప్పలరాజు, ప్రసాద్, మృత్యాంజయచారి, నాగబాబు, చేపల రాజు, 39వ వార్డు అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుల శ్యామ్, చోడిపిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆయర్ జీవ సంస్థ ఆధ్వర్యంలో మెడికోవర్ వారి సహకారంతో

**విశాఖ పెన్ పవర్** రవికవత మండలం, మేడివాడ గ్రామంలో మెగా మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించాము.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాంత్ కుమార్ కొరగా గారు పాల్గొని తమ సహకారాన్ని అందించారు. గ్రామానికి చెందిన మొత్తం 101 మంది ప్రజలకు ఈసిజి, బిపి , షుగర్, పాప్‌స్మియర్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేయడం జరిగింది.

అలాగే స్ఫూర్తి హెల్త్ ఎడ్యుకేషన్ వారి తరఫున కంటి పరీక్షల్లో అవసరమైన వారికి కళ్లద్దాలు ( ఐగ్లాసెస్) కూడా పంపిణీ చేయబడినవి.

ఈ సందర్భంగా ఆయర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, మంచి ఆరోగ్యపు అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్‌పై అవగాహన, నివారణ చర్యలు మరియు అవసరమైన సూచనలను వివరించారు.

ఈ మెగా మెడికల్ క్యాంప్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ప్రసాంత్ కుమార్ మాట్లాడుతూ, మెడికోవర్ వారి సహకారంతో ఆయర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి ఈ మెడికల్ క్యాంప్‌ను నిర్వహించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్యాంప్ ద్వారా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని, ఈ కార్యక్రమం గ్రామ ప్రజలకు ఎంతో




ప్రయోజనకరంగా ఉందని తెలిపారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరుతూ, ఆయర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ క్యాంప్‌ను విజయవంతం చేసిన మెడికోవర్ వైద్య సిబ్బందికి మరియు సహకరించిన అందరికీ ఆయన తన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి , విశాఖపట్నం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాంత్ కుమార్ కొరగా, మెడికోవర్ వైద్య సిబ్బంది, స్ఫూర్తి ఫౌండేషన్‌కు చెందిన రవికుమార్ తదితరులు పాల్గొని, అందరి సహకారంతో ఈ మెగా మెడికల్ క్యాంప్‌ను 101 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ దిగ్విజయంగా పూర్తి చేశారు.

## వైజాగ్ కిమ్స్ లో కోలుకుంటున్నా మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ



**పాడేరు,పెన్ పవర్,జనవరి 6:**

మన్యం ప్రజల గుండెల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ ప్రస్తుతం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. తండ్రి అనారోగ్యంతో కొంతకాలంగా మానసిక ఒత్తిడికి లోనవుతూ, గుండెపోటుకు గురైన ఆయనను వెంటనే ఎమర్జెన్సీ ట్రీట్మెంట్ ద్వారా ప్రాణాపాయం తప్పించిందని వైద్యులు తెలిపారు. సత్యనారాయణ ప్రతీ రెండు నెలలకు తన తండ్రికి ఐసియు లో వైద్యం అందిస్తూ వస్తున్నట్లు తెలుస్తోంది. గత నెల 7 నుండి 14వ తేదీ వరకు కిమ్స్ లో వైద్యం పొందిన ఆయన డిచార్జ్ అయ్యారు. మొన్న 29వ తేదీ మరోసారి అడ్మిట్ అయ్యారు. తండ్రి హాస్పిటల్ లో ఉన్న సమయంలోనే గుండెపోటు రావడం, వెంటనే వైద్య సహాయం అందించడం ఆయన ప్రాణాన్ని కాపాడిందని కిమ్స్ వైద్యులు తెలిపారు. ప్రస్తుతం కోలుకుంటున్నారని మన్యం గాయకుడి ప్రధాన అనుచరుడు గెమ్మెలి సత్యారావు మీడియాకు తెలిపారు. సత్యనారాయణ తన మ్యూజిక్ మరియు ప్రజా సేవ ద్వారా ఎప్పటికి మన్యం ప్రజల మన్ననను పొందుతూ ఉన్నాడు.

## రెవెన్యూ సేవల్లో జవాబుదారీతనం పెంచాలి

- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- భీమిలి తహశీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల సమీక్ష



**బిమిలి, పెన్ పవర్, జనవరి 06 :**రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రెవె న్యూ శాఖ సేవల్లో మరింత పారదర్శకత, జవా బుదారీతనం పెరగాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిం చడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం భీమిలి తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భీమిలి మండలా నికి సంబంధించి గత ఆరు నెలలుగా పీజీఆర్ ఎస్‌లో నమోదైన ఫిర్యాదులను ఆయన సమీ క్షించారు. అలాగే తిరస్కరణకు గురైన మ్యూటే షన్ దరఖాస్తులను సూక్ష్మంగా పరిశీలించి, తిరస్కరణకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ క్లినిక్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తీసుకున్న చర్యలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపో ర్టులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సహృదయంతో పరిగణనలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం స్పష్టమైన పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుకు నిర్ణీత గడువులో సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదే నని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్దేశాలు, ప్రజల ఆశయాలను అర్థం చేసుకొని పని చేయా లని సూచించారు.

ఈ తనిఖీలో భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణమూర్తి, ఏడీ వెంకటపతిరాజు, స్థానిక తహశీల్దార్ రామా రావుతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు.



**గుమ్మలక్ష్మీపురం, కురుపాం.జనవరి 06. పెన్ పవర్.**కురుపాం నియోజకవర్గ సీనియర్ జనసేన పార్టీ నాయకులు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా గజపతినగరం పరిధిలో జనసేన పార్టీ పిఏసి చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిశామని నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై ఆయనకు వివరించడం జరిగిందని అలాగే రాబోయే స్థానిక ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని మంత్రికు వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు నేరేడుమిల్లి వంశీ,తాడేల శ్రీరామనాయుడు,దక్క చిన్న మరియు కోమటివిల్లి వెంకీ. పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్వి నగర్‌లో అర్ధరాత్రి ఇల్లు దగ్ధం పరామర్శించిన ఎంపీటీసీ నాగమణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్వి నగర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి, అందరూ నిద్రిస్తున్న సమయంలో అకస్మాత్తుగా నిప్పు అంటుకోవడంతో నిక్కుల సావిత్రి కి చెందిన ఇల్లు దగ్ధమైంది.ఇంట్లో ఉన్న వారు వెంటనే బయటకు రావడం వల్ల ప్రాణాపాయం తప్పింది.సమాచారం తెలుసుకున్న స్థానిక ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, స్థానిక వార్డు సభ్యులు, నాయకులు అరికట్ట ఆంజనేయులు (అంజి) తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారు ఇల్లు దగ్ధమైన పరిస్థితిని పరిశీలించి, ఘటన ఏ విధంగా జరిగింది తెలుసుకున్నారు. బాధితులకు అవసరమైన సహాయం అందేలా అధికారులకు మరియు ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకొని వెళ్లి వారికి అన్ని విధాల ఆదుకునేలా సహాయం అందించటం జరుగుతుందని ఎంపీటీసీ నాగమణి హామీ ఇచ్చారు.

## పక్షులను, కొండకర్ల ఆవను కాపాడుకుందాం

- ఒక్కసారి వాడి పడెసె ప్లాస్టిక్ తో ఆవను చంపొద్దు.
- రసాయనాల కాలుష్యం నివారణకు కృషి చేయాలి



**అనకాపల్లి పెన్ పవర్ జనవరి 6:**పక్షులను, కొండకర్ల ఆవను కాపాడుకుందాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. పక్షుల దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా కొండకర్ల ఆవ వద్ద గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ, కొండకర్ల ఇన్ ల్యాండ్ ఫిషర్ మేన్ సొసైటీ, విశాఖపట్నం లోని ఒన్ టౌన్ కు చెందిన వరహా నరసింహ భజన మండలి సంయుక్తంగా మంగళవారం ఉదయం పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్క సారి వాడి పడెసె ప్లాస్టిక్ తో ఆవను నింపొద్దు అని కోరారు. ఆవ పరీవాహక ప్రాంతంలో పంటలకు రసాయనాలు వినియోగించడం దేశీయ పక్షులకు, వలస పక్షులకూ, మత్స్యసంపదకూ, ఆవలో ఉన్న నీటి పిల్లులు కూ నష్టం ఏర్పడుతుంది అని హెచ్చరించారు.ప్రభుత్వం స్పందించి పంటలు ప్రకృతి ఆధారంగా పండించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రకృతి ప్రేమికులు, పక్షి ప్రేమికులు, పక్షి వీక్షకులు ప్రతి సంవత్సరం జనవరి 5న పక్షుల పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహిస్తు పక్షుల వల్ల కలిగే లాభాలు వివరించాలన్నారు. అలాగే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కలుపు తీత, గడ్డి నివారణ కోసం వినియోగిస్తున్న రసాయన మందులు పక్షుల జీవనానికి మరణ శాసనంగా తయారయ్యాయని వివరించారు. ఈ రసాయన మందులు నివారించక పోతే భవిష్యత్తులో పక్షి జాతులు అంతరించి పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.

ఈ కార్యక్రమంలో యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ సంస్థ అనకాపల్లి హెచ్ ఆర్ డి ఐ కృష్ణ కుమారి, గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి, మత్స్యకారులు సంఘం అధ్యక్షులు రమణ అప్పారావు, కార్యదర్శి నాగేశ్వరరావు వరహా నరసింహ భజన మండలి ప్రతినిధి రాధ, ఉమ తదితరులు మాట్లాడారు.

## పెన్ పవర్ క్యాలెండర్ 2026 ఆవిష్కరణ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని వంచుల పంచాయితీ చెరపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొత్తురు కొండలరావు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తురు విష్ణుమూర్తితో కలిసి పెన్ పవర్ పత్రిక 2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా, సంకాడ పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షులు ఉల్లం ఈశ్వరరావు కూడా కార్యక్రమంలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణలో భాగమయ్యారు.క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా టీడీపీ జనసేన నేతలు మాట్లాడుతూ, పెన్ పవర్ పత్రిక ప్రజా సమస్యలను వెలికి తీయడంలో చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పత్రిక మరింత ప్రజాధారణ పొందాలని వారు ఆకాంక్షించారు.

# అభివృద్ధికి చిరునామా కొత్తపాలెం పంచాయతీ

- సమస్య తెలిస్తే తక్షణమే పరిష్కారం
- సర్పంచ్ మాట ఇస్తే పక్కాగా అమలుప్రజల ఆశీస్సులజల్లు
- సర్పంచ్ :-వనగల సోమరత్నం



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 06:-** చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయితీ పేరు చెప్పగానే ఒకప్పుడు వెనుకబడిన పంచాయితీ అనే భావన ఉండేది కానీ నేడు కొత్తపాలెం పంచాయతీ పేరు మారుమోగుతోంది అంటే దానికి కారణం సర్పంచ్ వనగాల సోమరత్నం అకుంఠిత దీక్ష మరియు ఆమె నాయకత్వం ఒక మహిళ తలచుకుంటే కుటుంబమే కాదు, ఊరు కూడా అద్భుతంగా మారుతుందని ఆమె నిరూపిస్తున్నారు. ఆమె భర్త బెన్ను బాబు వెన్నుముకల ఉంటూ అధికార బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆమె అడుగులు వేస్తున్నారు. నేడు కొత్తపాలెం పంచాయితీ వీధుల్లో అడుగుపెడితే అద్దం లాంటి సిమెంట్ రోడ్లు మనకు స్వాగతం పలుకుతాయి. బురదమయంగా ఉన్న వీధులను చూసి చలించిన ఆమె, పట్టుబట్టి సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయించి గ్రామాల ముఖచిత్రాన్ని మార్చేశారు. కేవలం రోడ్లే కాదు, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా మురుగు నీటి పారుదల కోసం పక్కా డ్రైనేజీ కాలువలు నిర్మించి, పరిశుభ్రతలో కొత్తపాఠాలు నేర్పారు.ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీటి సమస్యను పరిష్కరించడంలో ఆమె చూపిన చొరవ అమోఘం. ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు అందించేలా నూతన వాటర్ ట్యాంకులను నిర్మించి, వేసవిలో కూడా నీటి ఎద్దడి లేకుండా తన బాధ్యతను చాటుకున్నారు. రాత్రి వేళల్లో పల్లెలు కాంతితో వెలిగిపోయేలా వీధి దీపాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రయాణికుల భద్రత దృష్ట్యా రోడ్డు ఇరువైపులా ప్రమాదకరంగా మారిన జంగిల్ క్లియరెన్స్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పొదలను తొలగించి ప్రయాణాన్ని సులభతరం చేయడంలో ఆమె చూపిన శ్రద్ధ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది.సోమరత్నం కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ఆమె చూపిస్తున్న పారదర్శకత, నిబద్ధత ఆమెను అందరి గుండెల్లో ఒక కుటుంబ సభ్యురాలిగా .ఒక సర్పంచ్‌గా ఆమె చేస్తున్న ఈ ప్రగతి ప్రయాణం చింతపల్లి మండల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. కొత్తపాలెం పంచాయతీ అభివృద్ధిలో ఆమె వేస్తున్న ప్రతి అడుగు రేపటి తరానికి స్ఫూర్తిదాయకం. ప్రజల ఆశీస్సులు, ఆమె ఆశయ బలం తోడై కొత్తపాలెం మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిద్దాం.అని దొండ నాగరాజు, రాజుబాబు, సెగ్గే రామారావు, భీమరాజు, వార్డు మెంబర్, గ్రామపంచాయతీ ప్రజలు అభినందనలు తెలిపారు

## గ్రామ పంచాయతీలకు 11200 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు... వై.వి.బి. రాజేంద్రప్రసాద్.



**పాడేరు, పెన్ పవర్, జనవరి 6:**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో విశాఖ నగరంలో వి.జె.ఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించబడింది.

ఈ విలేకరుల సమావేశంలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ

పంచాయతీరాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం పోరాటాల ఫలితంగా

పల్లె పండుగ మొదటి విడత కింద గ్రామాల అభివృద్ధికి 4600 కోట్లు ,పల్లె పండుగ రెండవ విడత కింద 2600 కోట్లు విడుదల చేసినందుకు.

జల్జీవన్ మిషన్ కింద త్రాగు నీటి అవసరాల కోసం వేల కోట్లు నిధులు విడుదల చేసినందుకు.

18 నెలల కాలంలోనే 15 వ ఆర్థిక సంఘం నిధులు ₹4,200 కోట్లను గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులకి, జిల్లా పరిషత్తులకు ఎప్పటికప్పుడు విడుదల చేసినందుకు.

వాలంటీర్ వ్యవస్థను రద్దు చేసినందుకు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ప్రధాని నరేంద్ర మోడీ కి రాజేంద్రప్రసాద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లకు గౌరవ వేతనం పెంచాలని,

కొన్ని ప్రాంతాల్లో ఇంకా విడుదల కాకుండా ఉన్న స్టాంప్ డ్యూటీ మరియు ప్రొఫెషనల్ టాక్స్ నిధులను గ్రామపంచాయతీలకు అడ్జస్ట్ చేయాలని, అలాగే పల్లె పండుగ కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ,

గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మి ముత్యాల్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు, అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు, అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు బొర్రా నాగరాజు, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్ లు పాల్గొన్నారు.

## పోలవరం ఇంటి స్ట్రక్చర్ జమ కానీ ఏపీజీవీబీ ఖాతాదారుల్లో ఆందోళన....



-నిర్వాసితుల భయాన్ని పిఓ శుభం నోక్వల్ కు వివరించిన ఎడవల్లి భాస్కర్

**కూనవరం,పెన్ పవర్,జనవరి 6.**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు (ఏపీజీవీబీ) ఖాతాదారులకు పోలవరం ఇంటి స్ట్రక్చర్ వ్యాల్యూ సుమారు 200 మంది నిర్వాసితుకి కూనవరం మండలంలోని కూనవరం, టేకులబోరు,పంద్రాజుపల్లి,టేకుబాకా,కుళ్ళపాడు గ్రామాలలోని ప్రజలకు స్ట్రక్చర్ వ్యాల్యూ వారివారి ఖాతాలో జమ కాకపోవడంతో నిర్వాసిత ప్రజల్లో ఆందోళన మొదలైంది.నిర్వాసితులు తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు వద్దకు వెళ్లి స్ట్రక్చర్ వ్యాల్యూ పడలేదని వారి బాధను తెలిపారు.చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొక్వల్ వద్దకు ఇంటి స్ట్రక్చర్ వ్యాల్యూ జమ కాని వారిని,ఆర్ అండ్ ఆర్ కు అర్హులైన వారి పేర్లు పిడిఎఫ్ లో రాలేదని, 18సం నిండి ఆర్ అండ్ ఆర్ కు అర్హులైన యువతీ,యువకుల పేర్లు రాకపోవడంతో ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారని భాస్కరరావు వివరించారు. చరవాణితో రాజమహేంద్రవరం పోలవరం ప్రాజెక్ట్ కమిషనర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధవలేశ్వరం వారితో ఏపీజీవీబీ ఆర్ఎం, కూనవరం ఎస్ డి సి తో సుమారు 50 నిమిషాలు మాట్లాడి నిర్వాసితులు పడుతున్న భయాన్ని, ఆందోళనను వివరించారు.తెలుగు ప్రజలకు పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగ లోపు ఇంటి స్ట్రక్చర్ వేల్యూ వారి ఖాతాలో జమ అవ్వాలని అన్నారు.పిఓ మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని త్వరలోనే మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు,మడకం చిన్ని బట్టి భాస్కరరావు,సోడే ముత్తయ్య,ఇంటి స్ట్రక్చర్ జమ కాని బాధితులు పాల్గొన్నారు.

## రాజం పాలెం లో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

**లగంగవరం, పెన్ పవర్, జనవరి 6:**మండలంలోని ఆముదాల బంధ పంచాయతీ పరిధిలో గల రాజంపాలెంలో మంగళవారం రాజముద్ర తో గల పట్టాదార్ పాస్ పుస్తకాలను తాహసిల్దార్ సిహెచ్. శ్రీనివాస్ పంపిణీ చేశారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పాసుబుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పండా ఆదినారాయణ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, వీఆర్వో వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్..



- కోరుకొండ ఎస్ ఐ శ్రీనివాస్..

**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 6:** ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్ కొరుకొండ పరిధిలో దోసకాయలపల్లి గ్రామ అవుట్‌స్కర్ట్స్ ప్రాంతంలో మామిడి చెట్టు నీడలో ఉన్న ఓపెన్ ప్లేస్‌లో అక్రమంగా జూదం ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో కొరుకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా దాడి నిర్వహించారు.

ఈ దాడిలో మొత్తం ఆరుగురు నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి రూ. 2,560 నగదుతో పాటు జూదానికి ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి 9(×) ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కొరుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది.

అక్రమ జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎలాంటి అక్రమ కార్యకలాపాలను సహించబోమని కొరుకొండ పోలీసులు హెచ్చరించారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి



**గాజువాక పెన్ పవర్, జనవరి 06:** విశాఖపట్నం గ్రామ సచివాలయం వార్డు సర్వే జిల్లా అధికారిని సి. ఉషారాణి, భరత్‌నగర్-02 21086407)మరియు కూర్మన్నపాలెం 21086410సచివాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు మరియు చాలా మంది సచివాలయం సిబ్బంది ఏకీకృత కుటుంబ సర్వే కోసం కనీసం ఒక సర్వేను కూడా పూర్తి చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేసారు మరియు నివేదిక ప్రకారం సర్వే ఇంత వరకు ప్రారంభం చేయనటివంటి సిబ్బంది కి నోటీసులు జారీచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రతి ఒక సిబ్బంది జనవరి 20వ తారీకు లోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు అని తెలిపారు.

## సంగీత నృత్య పాఠశాల ప్రధమ ప్రిన్సిపాల్ కె.వి. రంగనాయకమ్మ కి చిరు సత్కారం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 6**

రాకా సాంస్కృతిక సంస్థ, ఎస్పీ బాలు సాంస్కృతిక మందిరం లో సోమవారం విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రధమ ప్రిన్సిపాల్ గా పనిచేసిన శ్రీమతి కె.వి. రంగనాయకమ్మ కి చిరు సత్కారం చేయడం జరిగింది. వారితోపాటు వేదాంతం శ్రీనివాసన్ కూడా విచ్చేయడం సంతోషం కలిగింది. ఆనాటి సంగీత కళాశాల వైభవాన్ని శ్రీనార్నీ కేదారేశ్వరుడు చేసిన కళా సేవను, గుర్తు చేసుకున్నారు. కేదారేశ్వరుడు త్యాగానికి రుణపడి ఉంటానని నాటి విద్యార్థులు ఎంతో నిబద్ధతతో సంగీతం నేర్చుకునే వారిని స్వర్ణోత్సవాల సందర్భంగా తిలకించే అవకాశం కలిగిందన్నారు. నార్నీకేదారేశ్వరుడు ప్రత్యేక సంచిక విడుదల సందర్భంగా తప్పక వస్తానని తెలియజేశారు. ఇరువురికి మంచి గౌరవించడం స్ఫూర్తినిచ్చిందని తెలియజేశారు

## గతంలో ఎన్నడూ లేని విధంగా 109 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..

- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 6:**అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు భరోసా కల్పించే విధంగా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వగృహం వద్ద 109 మంది బాధితులకు రూ.83.04 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులు ఎల్ ఓ సీ పత్రాలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఒక్కరోజులోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 109 మందికి ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమన్నారు. పేదరికం అనారోగ్యం రెండూ కలిసివస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అలాంటి సమయంలో ప్రభుత్వం తమ వెంటే ఉందన్న భరోసా అందజేసేదే ముఖ్యమంత్రి సహాయనిధి అని పేర్కొన్నారు.సంపూర్ణ ఆరోగ్యంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, ముక్కా రాంబాబు,యర్రంశెట్టి పోలారావు, అడ్డాల శ్రీను, కిమిడి శ్రీరాం,నతిపం దొరబాబు, బత్తుల గోపాలకృష్ణ, మరియు జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయానికి ఫార్మా కంపెనీల సిఎస్ఆర్ చేయూత

**పరిపాలనా పనులకు వేగం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందన**

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 6 :** జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలనా పనులు నిరంతరాయంగా, వేగవంతంగా సాగేందుకు పరవాడ ప్రాంతానికి చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీలు అందించిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) సహకారం అభినందనీయమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో విద్యుత్ అంతరాయాల వల్ల పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు మాన్ కైండ్ ఫార్మా, లూపిన్ ఫార్మా మరియు వసుధ ఫార్మా కంపెనీలు సిఎస్ఆర్ నిధుల ద్వారా అవసరమైన కీలక పరికరాలను అందజేశాయి.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫార్మా కంపెనీల యాజమాన్యాలపై ప్రశంసలు కురిపించారు.

సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా
మాన్ కైండ్ ఫార్మా జిల్లా పోలీస్ కార్యాలయానికి భారీ సామర్థ్యం గల జనరేటర్‌ను అందించి విద్యుత్ అంతరాయం లేకుండా సహకరించింది.

లూపిన్ ఫార్మా మరియు వసుధ ఫార్మా కంపెనీలు కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా యుపిఎస్ బ్యాకప్ వ్యవస్థను ఏర్పాటు చేశాయి.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బంది, అధికారులు ప్రతిరోజూ ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తుంటారు. పవర్ కట్స్ కారణంగా పనులు నిలిచిపోకుండా ఉండేందుకు ఈ జనరేటర్ వ్యవస్థలు ఎంతో ఉపయోగపడతాయి. సామాజిక బాధ్యతతో స్పందించి ఈ పరికరాలను అందించిన మాన్ కైండ్ ఫార్మా, లూపిన్ ఫార్మా, వసుధ ఫార్మా యాజమాన్యాలకు నా




హృదయపూర్వక కృతజ్ఞతలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు ఎం. దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు పాల్గొన్నారు. అలాగే మాన్ కైండ్ ఫార్మా ప్రతినిధులు రామలింగం, నరేష్, లూపిన్ ఫార్మా ప్రతినిధులు గంగరాజు, వెంకట్, వసుధ ఫార్మా ప్రతినిధులు రామరాజు, హర్ష హాజరయ్యారు. ఇక ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్. మోహన్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాలసూర్యారావు, లక్ష్మి, మల్లికార్జునరావు, రామకృష్ణారావు, మన్మధరావు, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, శిరీష, ఐటీ కోర్ శ్రీధర్‌తో పాటు ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రభుత్వ విభాగాలకు ప్రైవేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో సహకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

## జీవీఎంసీ 89వ వార్డు రోడ్డు సమస్యకు పరిష్కారం

- ఎమ్మెల్యే హామీ మేరకు పనులు ప్రారంభం
- సంతోషం వ్యక్తం చేసిన బాల రాజేశ్వర రావు



**భీమిలి, పెన్ పవర్, జనవరి 6 :** భీమిలి నియోజకవర్గం పరిధిలోని 89వ వార్డులో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలక రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించనుంది. ఎస్సీ కాలనీ నుండి ఎయిర్‌పోర్ట్ (కంటైనర్ యార్డు) వైపు వెళ్లే రోడ్డుకు సంబంధించిన పనులు జనవరి ఏడో తారీఖు నుండి ప్రారంభం కానున్నాయి. ఈ రోడ్డు సమస్యను గతంలో, అంటే 2024న, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ఈ రోడ్డు పరిస్థితిని వివరంగా ఎమ్మెల్యేకి తెలియజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి "రోడ్డు సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాం" అని హామీ ఇచ్చారు. అందించిన హామీ మేరకు ఇప్పుడు రోడ్డు పనులు ప్రారంభం కానుండటంతో బాల రాజేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

ఈ రోడ్డు అభివృద్ధి పూర్తయితే, సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయని, ముఖ్యంగా రోజువారీ జీవనంలో గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు. ఎస్సీ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఎయిర్‌పోర్ట్, కంటైనర్ యార్డు వైపు వెళ్లేందుకు ఈ రోడ్డు అత్యంత కీలకమని, రోడ్డు సౌకర్యం మెరుగుపడటంతో వాణిజ్య కార్యకలాపాలు, అత్యవసర రవాణా, విద్యార్థులు మరియు ఉద్యోగుల ప్రయాణాలు సైతం సులభతరం అవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ముఖ్యమైన ప్రజాసమస్యను పరిష్కరించడంలో చొరవ చూపి, అనుకూల నిర్ణయం తీసుకున్నందుకు ఎమ్మెల్యే గంటాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా కీలక పాత్ర పోషించిన బాల రాజేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో 89వ వార్డు ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తుండగా, అభివృద్ధి పనులు వేగంగా పూర్తవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## సింహాచలంలో భక్తివైభవం ఎనిమిదవ రోజు రాపత్తు ఉత్సవాలు

**యోగనరసింహ స్వరూపంలో అప్పన్న దర్శనం**



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 6 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో ఏటా నిర్వహించే ప్రసిద్ధ రాపత్తు ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలు ఎనిమిదవ రోజుకు చేరుకున్న సందర్భంగా మంగళవారం స్వామివారు శాంతస్వరూపమైన, ఆధ్యాత్మిక తేజస్సును ప్రతిబింబించే 'యోగనరసింహ' అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. హిరణ్యకశ్యపుని సంహారం అనంతరం శాంతించిన నరసింహ స్వామి, లోకకల్యాణార్థం యోగస్థితిలో ఉన్న ఈ రూపం భక్తుల హృదయాలను హత్తుకుంది. ప్రశాంతత, ధ్యానం, జ్ఞానానికి ప్రతీకగా నిలిచే ఈ యోగనరసింహ దర్శనం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించింది.

ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ గారి పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు సహా అర్చక బృందం ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజ స్వామి వారిని యోగముద్రలో ఉన్న నరసింహునిగా అత్యంత సుందరంగా అలంకరించారు.

స్వామివారి దివ్య స్వరూపం భక్తులను విశేషంగా ఆకర్షించింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి ధూపదీప నైవేద్యాలు, షోడశోపచార పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా వేదనాదాలతో, భక్తి గీతాలతో మార్మోగింది.

ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత మార్గదర్శకత్వంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. సహాయ కార్యనిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారులు కె. వెంకటేశ్వరరావు, బి.సత్య శ్రీనివాస్ స్వయంగా ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం స్వామివారు ఆలయ మాడవీధుల్లో తిరువీధి ఉత్సవంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల కోలాటాలు, భజనలు, జయఘోషలతో క్షేత్రమంతా ఆధ్యాత్మిక పరిమళంతో నిండిపోయింది. యోగనరసింహ స్వామి దర్శనం వల్ల మనశ్శాంతి, జ్ఞానం, ఆత్మబలం లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. రాపత్తు ఉత్సవాలు రోజురోజుకీ మరింత భక్తివైభవంతో కొనసాగుతున్నాయి.

## భక్తులకు నూరుశాతం సంతృప్తికరమైన దర్శనమే




- సింహాచలంలో మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌కు ప్రణాళికలు
- ప్రముఖ ఆలయాల్లో పటిష్టంగా ఎస్ఓపిల అమలు
- సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత
- దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 6 :** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు విచ్చేసే భక్తులకు నూటికి నూరు శాతం సంతృప్తికరమైన అనుభవాన్ని అందించడమే దేవాదాయ శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన శ్రీ వరాహలక్ష్మి నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రసాదం స్కీమ్ పనులు, గంగధార, మెట్ల మార్గం, బస్టాండ్ ప్రాంతం, లోవతోట తదితర ప్రాంతాల్లో ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. అలాగే కొండ దిగువన ఉన్న పుష్కర్ణి సత్రం పైభాగం, దిగువభాగాన్ని పూర్తిగా పరిశీలించి, కృష్ణాపురం గోశాల పరిసరాలను కూడా సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కమిషనర్, రాష్ట్రంలోని 22 ప్రముఖ ఆలయాల్లో భక్తులకు సంతృప్తికరమైన సేవలందించేందుకు ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించామని తెలిపారు. వీటిని కచ్చితంగా అమలు చేయాలని రీజినల్ జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

ప్రతి రెండు వారాలకు ఒకసారి ఆలయ కార్యనిర్వహణ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. సింహాచలం కొండపై, విజయవాడ దుర్గగుడి వంటి రద్దీ ప్రాంతాల్లో ముఖ్యంగా శని, ఆదివారాల్లో తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సులభంగా దర్శనం కల్పించవచ్చని పేర్కొన్నారు. లడ్డూ, అన్నప్రసాదాల తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. కేవలం తయారీ సిబ్బంది మాత్రమే కాకుండా, సూపరింటెండెంట్ లేదా అసిస్టెంట్ కమిషనర్ స్థాయి ఉన్నతాధికారులు ప్రతిరోజూ ప్రసాదాలను రుచి చూసి నాణ్యతను నిర్ధారించిన తర్వాతే భక్తులకు పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఆలయాలకు వచ్చే భక్తుల్లో దాదాపు 90 శాతం మంది సామాన్య భక్తులేనని, వారికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ స్పష్టం చేశారు. రద్దీ రోజుల్లో సామాన్య భక్తుల క్యూలైన్లకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రోటోకాల్ వీఐపీలకు నిర్దిష్ట సమయ స్లాట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్యూలైన్ల నిర్వహణ, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. స్థల లభ్యతను బట్టి తక్కువ, మధ్యస్థ, ఎక్కువ స్థలాలకు అనుగుణంగా మూడు రకాల స్టాండర్డ్ టాయిలెట్ కాంప్లెక్స్ డిజైన్లు రూపొందించామని, వాస్తు నియమాలు మరియు భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వీటిని నిర్మిస్తామని చెప్పారు.

అలాగే స్వచ్ఛంద సంస్థల సహకారంతో వాలంటీర్ల ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచి భక్తులకు మరింత మెరుగైన సేవలందించాలని సూచించారు. ఆన్‌లైన్ సేవల బుకింగ్‌పై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఎంతో వ్యయప్రయాసలకోర్చి వచ్చే భక్తులు దర్శనం అనంతరం మానసిక ప్రశాంతతతో, ఆధ్యాత్మిక శక్తితో వెనుదిరిగేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## సింహాచలంలో వైభవంగా శ్రీ స్వామివారి గరుడ సేవ

**కోట్లాది భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 6 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా, కోట్లాది భక్తుల ఆరాధనకు నిలయంగా విరాజిల్లుతున్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో మంగళవారం శ్రీ స్వామివారి గరుడ సేవ అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ గరుడ సేవ భక్తులకు నేత్రపర్వంగా నిలిచి, ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక శోభతో ఉట్టిపడింది. ఆర్జిత సేవలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామిని విశేష పుష్పాలంకరణలతో, దివ్యాభరణాలతో సుసంపన్నంగా అలంకరించి మండపంలో అధిష్టింపజేశారు. అనంతరం సేవలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం నిర్వహించి, పాంచరాత్రాగమ శాస్త్ర విధానానుసారం సంప్రదాయబద్ధంగా గరుడ సేవను కమనీయంగా జరిపించారు. మంత్రోచ్చారణలు, వేదపఠనాల మధ్య ఈ దివ్య సేవ అత్యంత శ్రద్ధాభక్తులతో కొనసాగింది. మంత్రపుష్పం, మంగళాశాసనాలు నిర్వహించడంతో ఆలయ పరిసరాలు వేదనాదాలతో మార్మోగాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనంతో పరవశించి, ఆధ్యాత్మికానందాన్ని అనుభవించారు. సేవ అనంతరం భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, అలాగే స్వామివారి ప్రసాదాలను ఆలయ అధికారులు భక్తిశ్రద్ధలతో అందజేశారు. గరుడ సేవను దర్శించుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో, ఆధ్యాత్మిక వాతావరణంతో కిటకిటలాడింది. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది, అర్చక స్వాములు సమన్వయంతో ఏర్పాట్లు చేసి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ దివ్య గరుడ సేవ భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా జరిగిందని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు.

## తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జగన్‌ను కలిసిన అదీప్ రాజ్

**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 6 :** తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైయస్ఆర్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, పెందుర్తి మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను జగన్ కి తెలియజేస్తూ దుశాలువాతో సత్కరించారు. పార్టీ బలోపేతం, యువజన విభాగం పాత్ర, రానున్న రాజకీయ పరిస్థితులు తదితర అంశాలపై ఇరువురు నేతల మధ్య సానుకూల చర్చ జరిగినట్లు సమాచారం.

పార్టీ కోసం యువత మరింత చురుకుగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో అనుబంధాన్ని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలు చేసినట్లు తెలుస్తోంది. అలాగే, రాష్ట్రంలో వైయస్ఆర్సీపీని మరింత బలమైన రాజకీయ శక్తిగా నిలబెట్టేందుకు యువ నాయకులు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ, వైయస్ జగన్ నాయకత్వంలో పార్టీ కోసం



అంకితభావంతో పనిచేస్తామని, యువతను సమీకరించి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ భేటీతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొనగా, రాబోయే రోజుల్లో యువజన విభాగం మరింత చురుకుగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## కాంగ్రెస్ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు



**విశాఖ పెన్ పవర్ జనవరి 6:** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు హాసిని వర్మ ఆదేశాలతో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాండవ గాయత్రి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి, ఈ సందర్భంగా మహిళలలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, భోగి మంటలు వేశారు, మొదటి ఇద్దరు విజేతలకు డీసీసీ అధ్యక్షులు వర్మ మిక్షి మరియు కుక్కర్ అందజేశారు, పాల్గొన్నవారికి కన్సలేషన్ బహుమతులు అందజేశారు. భీమిలి ఇంచార్జ్ రామకృష్ణ అందరికి మిఠాయి పంచి పెట్టి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు,తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి,దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు రజియా బేగం,ఫర్వీన్ ఖాన్, రజియా బేగం, గవర వెంకటరమణ,మాకేన లక్ష్మి, వరలమ్మా, డా విజయ్ చంద్రా,అప్పారావు,భోగవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహనర్యాలీ




ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 6:-**

చింతపల్లి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఎన్ఎస్ఎఫ్ వాలంటీర్లు ఆధ్వర్యంలో

దత్తత గ్రామాలైన పెండ్లి మామిడి, చవటపాడు గ్రామాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సహకారంతో బాల్యవివాహాలపై అవగాహన మరియు ర్యాలీలు నిర్వహించి చైతన్యవంతులను చేసి ప్రచారం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి తెలిపారు ఈ ప్రత్యేక శిబిరంలో భాగంగా కళాశాల అధ్యాపకులు ర్యాలీలో పాల్గొని బాల్యవివాహాల వలన జరుగు అనర్ధాలను ఆరోగ్య సమస్యలను వివరించారు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చిన్న వయసులోనే అమ్మాయిలు వివాహం చేసుకోవడం వారి ఎదుగుదలకు ఆటంకం ఉందని మరియు అభివృద్ధికి దూరంగా ఉంటారని, అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని వివరించారు ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పూర్ణ రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు

## జనవరి 9నగూడెం కొత్త వీధి మండల పరిషత్ సర్వసభ సమావేశం-ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి6:** గూడెం కొత్త వీధి మండల పరిషత్తు సర్వసభ సమావేశం ఈనెల జనవరి 9న నిర్వహించబడనుంది అని గూడెం కొత్త వీధి ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు తెలిపారు.ఈ సర్వసభ సమావేశానికి మండల పరిషత్తు అధ్యక్షురాలు బోయిన కుమారి అధ్యక్షత వహించనుండగా, మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ పూర్తి నివేదికలతో హాజరుకావాలని ఎంపీడీవో రమణబాబు కోరారు. అలాగే జడ్పీటిసి, వైస్ ఎంపీపీలు అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని అలాగే మీడియా ప్రతినిధులు కూడా హాజరు కావాలని కోరారు.



# గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పోషకాహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి

* ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి



**గంగవరం, పెన్ పవర్, జనవరి 6 :**పాత గంగవరం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు అందజేస్తున్న పోషకాహార నాణ్యతను ఆయన పరిశీలించారు. గర్భిణీలకు అందిస్తున్న చిక్కీలు, వేరుశనగ అచ్చులు పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి వర్కర్‌కు సూచించారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసిన గర్భిణీలు, బాలింతల వివరాలను అంగన్వాడి టీచర్ ఆయనకు వివరించారు. అంగన్వాడి కేంద్ర నిర్వహణ సంతృప్తికరంగా ఉందని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని ఆయన అన్నారు. ఆయన వెంట అంగన్వాడి కార్యకర్త కటాక్షం ఉన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గింపు దేశంలోనే తొలిసారి

* అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
* ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి



**రంపచోడవరం/ గంగవరం, పెన్ పవర్ ,జనవరి 6:**విద్యుత్ వినియోగదారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి సుమారు 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ :32 వేల కోట్లు భారం ప్రజలపై వేసినట్లు తెలిపారు. ఇలా 1.29 లక్షల కోట్లు రూపాయలు అప్పులు మిగిల్చినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం యూనిట్ కి 13 పైసలు తగ్గించినట్లు తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో అక్వా రైతులకు యూనిట్ కి రూ.:3.50 కి సరఫరా చేస్తే కూటమి ప్రభుత్వం దానిని రూ. 1.50 కి సరఫరా చేస్తుందన్నారు. అలాగే వైకాపా ప్రభుత్వం విద్యుత్ డిస్కమ్ లనుండి యూనిట్ రూ :5.19 కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం యూనిట్ ను కేవలం రూ :4.70 లకు కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు ఉచిత సోలార్ రూఫ్ టాఫ్ తో సోలార్ విద్యుత్ వినియోగం పై చైతన్యం చేస్తూ ప్రోత్సహం చేస్తున్నదని పేర్కొన్నారు. బీసీ వర్గాలు వారికి కేంద్రం ప్రభుత్వం అమలు చేసే సబ్సిడీ తో పాటు కూటమి ప్రభుత్వం రూ: 20,000/- రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇలా విద్యుత్ వినియోగదారుల పై పడే ట్రూ ఆఫ్ భారాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కోట్లు రూపాయలు భారాన్ని ప్రజలపై పడకుండా చేసిన ఘనత కూటమి సర్కార్ కే చెల్లిందన్నారు. ఇలా విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు చేసి ప్రజలపై భారాన్ని తగ్గించిన చరిత్ర కూటమిదే అన్నారు. సోలార్, పవన్ విద్యుత్ వినియోగం ఏర్పాటు పై ముందుకు సాగుతున్నారు. ఇలా విద్యుత్ వినియోగం పై గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తుందని ఇలాంటి చరిత్ర దేశంలోనే తొలిసారి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే చెల్లిందని ప్రకటన ద్వారా తెలిపారు.

# యాజమాన్య పద్ధతులపై అవగాహన



**సీతానగరం, పెన్ పవర్, జనవరి:6:**రైతులకు అపరాలు, మొక్కజొన్న పంటల్లో సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు మంగళ వారం అవగాహన కల్పించారు. మండలంలోని రాపాక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారి గౌరీదేవి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పంటలపై నానో యూరియా, నానో డిఎపి వాడకం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలిపారు. చీడ, పీడల నుంచి పంటను కాపాడుకునేందుకు సరైన మందులు పిచికారి చేయాలని భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగించాలని వరి మొక్కజొన్న పంటలపై ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ జయ రామలక్ష్మి, సైంటిస్ట్ లు ఏఈవో గురు ప్రియ, విఏఏ ప్రవీణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విమర్శించే అర్హత వైసిపి నేతలకు లేదు.

* ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్
* 66 మంది లబ్ధిదారులకు 36,39,799 రూపాయల చెక్కులు పంపిణీ.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 06.** ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నిబద్ధతతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైసిపి నేతలకు లేదని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. 66 మంది లబ్ధిదారులకు 36,39,799 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం రూ. 4,27,04,181 లు సీఎం సహాయనిధి ద్వారా అందజేశామని తెలిపారు. తమ హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా వైసిపి నేతలు కేవలం ప్రజాధనాన్ని దోచుకోవడానికి మాత్రమే పరిమిత మయ్యారని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్హులైన అందరికీ సీఎం సహాయనిధి అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి,అడపా ప్రసాద్, పుల్లా బాబి, జడ్పిటిసి, ముత్యాల ఆంజనేయులు, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మద్యం వినియోగం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం




ఎక్సైజ్ శాఖ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 6:**మద్యాన్ని ఆదాయ వనరుగా కాకుండా దశలవారీగా మద్యం వినియోగాన్ని తగ్గించే సామాజిక బాధ్యత కలిగిన శాఖగా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.
మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ శాఖ పనితీరుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ఎక్సైజ్ శాఖ వార్షిక క్యాలెండర్‌ను అధికారులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రాష్ట్రంలో అమలవుతున్న మద్యం పాలసీకి పొరుగు రాష్ట్రాల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయన్నారు. బెల్ట్ షాపులని సమర్థవంతంగా నియంత్రించాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచి అక్రమ మద్యం సరఫరా, నాటు సారా తయారీ ముడి సరుకు స్పాట్లను కట్టడి చేయాలని ఆదేశించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కేసులు నమోదకు వెనుకాడవద్దని స్పష్టం చేశారు. నాణ్యమైన మద్యం సరఫరా విధానం లో కాకినాడలో 13 రకాల పరీక్షలు నిర్వహించే ల్యాబ్ ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం నివారణకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. నాటు సారా తయారీ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇప్పటికే 14 మందిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేశామన్నారు. . మద్య వల్ల అనారోగ్యనికి లోనయ్యే వారి సంఖ్య రాష్ట్రంలో గణనీయంగా తగ్గిందన్నారు. గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ రెండు శాఖలగా విడదీసిందని, తమ ప్రభుత్వం ఒకే శాఖ గా మార్చమన్నారు. మెరుగైన పనితీరు చూపాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐడీ లిక్కర్ వినియోగాన్ని దాదాపు 90 శాతం వరకు అరికట్టడం అభినందనీయమన్నారు. ఐడీ లిక్కర్ వ్యాపారాన్ని జీవనోపాధిగా భావించిన వారికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై. చైతన్య మురళీ, సహాయ కమిషనర్ సీ. హెచ్. రేణుక, జిల్లా ఎక్సైజ్ అధికారులు తూర్పు గోదావరి జిల్లా సీ. హెచ్. లావణ్య, కాకినాడ జిల్లా ఏం. కృష్ణ కుమారి, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్.కె.వి.డి. ప్రసాద్‌తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మంత్రి పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోండి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 6;** ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలను తెలుసుకోవాలని రాచన్నగూడెం వైద్యాధికారి సిహెచ్ చైతన్య అనిల్ కుమార్ సూచించారు. మంగళవారం రాచన్న గూడెం పి హెచ్ సి లో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లు గ్రామాలలో తిరిగి వైద్య సేవలను అందించాలని అన్నారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపీహెచ్ కే. సోమమ్మా ఎంపీహెయో బి వెంకన్నబాబు ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో వేల హెక్టార్లలో వెదురు అభివృద్ధికి చర్యలు

**గిరిజన మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం : కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**



**రంపచోడవరం,పెన్ పవర్, జనవరి 6 :**ఏజెన్సీ ప్రాంతంలో వేల హెక్టార్ల విస్తీర్ణంలో గిరిజన రైతులు వెదురు సాగు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం తగు చర్యలు చేపడుతోందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు.
మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ టీంతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, డీఎఫ్‌వోలు రవీంద్రనాథ్ రెడ్డి, శివకుమార్ గంగల్, సబ్ డీఎఫ్‌వోలు టి. అనూష, జేవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన మహిళలు వెదురు అభివృద్ధి ద్వారా స్థిర ఆదాయం పొందేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన భూములు, ప్రైవేట్ భూములు, గిరిజన కమ్యూనిటీ భూముల్లో వేల హెక్టార్లలో వెదురు ప్లాంటేషన్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫారెస్ట్, హార్టికల్చర్, అగ్రికల్చర్ శాఖల సమన్వయంతో వెదురు అభివృద్ధి జరగాలని సూచించారు. మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో గిరిజన భూముల్లో వెదురు సాగు ఎలా అమలవుతున్నదీ అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో వెదురు అభివృద్ధికి కమిటీల ఏర్పాటు, పీసా గ్రామసభల ద్వారా తీర్మానాలు చేయాలని తెలిపారు. వెదురు మార్కెటింగ్ విధానం, తయారీ ఉత్పత్తులు, ముడి పదార్థం డంపింగ్ కేంద్రాలు, కటింగ్‌కు వచ్చే కాల పరిమితి, విఎస్ఎస్‌ల ద్వారా వచ్చే ఆదాయం, కమ్యూనిటీ ఫారెస్ట్ పరిధిలోని భూమి విస్తీర్ణంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెదురు ద్వారా ఫర్నిచర్ వంటి ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ మంగళదీప్, జాన్స్ బ్యాంబో ప్రతినిధులు వెదురు ఉత్పత్తులపై కలెక్టర్‌కు వివరించారు. వెదురు ద్వారా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని పంచాయతీలకు చలానా రూపంలో కేటాయిస్తే గ్రామాభివృద్ధికి ఉపయోగపడుతుందని సూచించారు. వెదురు ప్లాంటేషన్ ప్రాంతాల మ్యాపులు తయారు చేయాలని, కటింగ్ అనంతరం రహదారులకు సమీపంలో డిపోలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఓ దేవాదానం, ఏడీఏ రామ్మోహన్ రావు, ఏపీడీలు శ్రీనివాస్ విశ్వనాథ్, దేగలయ్య, ఐఎస్‌బీ స్టేట్ లీడర్ హేమంత్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు కొండలరావు, ఎస్‌కే ఏకే ఆజాద్, కన్సల్టెంట్ స్వాతి, కోఆర్డినేటర్లు సత్యప్రసాద్, భార్గవ్, హారిక, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# తడిపొడి చెత్త సేకరణలో జిల్లాకు ఆదర్శం



**పెన్ పవర్, ఉంగుటూరు జనవరి 06**
బాదంపూడి పంచాయతీకి ఏలూరు జిల్లాలో నంబర్1 గుర్తింపులిలి స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తిని అక్షరాలా ఆచరణలో పెట్టి చూపిస్తూ ఏలూరు జిల్లాలోని బాదంపూడి గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని దక్కించుకుని ఆదర్శంగా నిలిచింది. ముఖ్యంగా తడిపొడి చెత్తను వేరు చేసి సేకరించడంలో బాదంపూడి పంచాయతీ కనబరిచిన అద్భుతమైన పనితీరుకు జిల్లా యంత్రాంగం ప్రశంసలు కురిపిస్తోంది.
బాదంపూడి గ్రామం మొత్తం 2036 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండగా, గ్రామ జనాభా 4148. వీరిలో 2071 మంది పురుషులు, 2077 మంది మహిళలు ఉన్నారు. గ్రామంలో మొత్తం 3019 మంది ఓటర్లు ఉన్నారు. ఇంత విస్తృతమైన గ్రామంలో పారిశుధ్య నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి జిల్లాలోనే నంబర్1గా నిలవడం విశేషంగా చెప్పుకోవచ్చు.

సమర్థవంతమైన నిర్వహణకు నిదర్శనం

బాదంపూడి సర్పంచ్, పంచాయతీ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, గ్రామస్తుల సమన్వయంతో తడిపొడి చెత్త సేకరణ ప్రక్రియను పటిష్టంగా అమలు చేస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి రోజువారీగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేకరించే విధానం దాదాపు 100 శాతం విజయవంతంగా కొనసాగుతోంది. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసి అందించడంలో గ్రామస్తులు చూపిన చొరవే ఈ విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది.

సంపద కేంద్రం కీలక పాత్ర

గ్రామంలో ఏర్పాటు చేసిన 'సంపద కేంద్రం' సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేస్తూ సమర్థవంతంగా పనిచేస్తోంది. తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చడం, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకూ బాదంపూడి పంచాయతీ తోడ్పడుతోంది.

ఇతర పంచాయతీలకు మార్గదర్శకం

బాదంపూడి పంచాయతీ సాధించిన ఈ ఘనత ఇతర గ్రామ పంచాయతీలకు మార్గదర్శకంగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంత కీలకమో బాదంపూడి మరోసారి నిరూపించిందని ప్రశంసించారు.

# జగన్నాథపురంలో ఉరుసు దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న వడ్డీ రఘురాం నాయుడు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 06.**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం రూరల్ మండలం జగన్నాథపురం గ్రామంలో సోమవారం వైసీపీ రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు పర్యటించారు ముందుగా మూడు రోజులు పాటు జరిగే ఉరుసు దర్గా ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రార్థన మందిరంలో మత పెద్దలు ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా వడ్డీ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మన సమాజంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ ప్రజలందరూ పాల్గొనాలని తద్వారా స్నేహభావం పెంపొందడంతో పాటు చక్కటి సమాజాన్ని తీర్చిదిద్దిన వాళ్ళం అవుతామని అన్నారు మన దేశం భిన్నత్వంలో ఏకత్వం అని మతసామరస్యాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు అనంతరం జగన్నాథపురం ఎంపీటీసీ నార్ని రవికాంత నాగేశ్వరరావు గృహానికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావును పరామర్శించారు వారికి ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీను,మాకరాజు సతీష్, చిట్టూరి బాపన్న. పొన్నుకుమాటి బాపిరాజు. తంబాబత్తుల సత్యనారాయణ వల్లభని పాపారావు. పొట్టూరి నాగరాజు. నీలం నరసింహమూర్తి. సత్యాల సీతయ్య ,సబ్బితి బ్రహ్మయ్య,కొండూబోయిన కృపావరం,కొనకళ్ల వెంకటేష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com